**సీఎంను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు...**


2

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 2,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8





# వేటగాళ్లతో నెమళ్లకు ముప్పు..



- మందు పెట్టి చంపి ఉంటారని రైతుల అనుమానం
- కొంతకాలంగా జాతీయ పక్షిని చంపుతున్నారని వదంతులు ...
- చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు..!
- వన్యప్రాణుల సంరక్షణ ఏదంటూ వన్య ప్రేమికుల ఆగ్రహం ...

**హనుమకొండ జిల్లా ప్రతినిధి /కమలాపూర్ మార్చ్ 01 ప్రజా జ్యోతి.**

వన్యప్రాణులను గుట్టు చప్పుడు కాకుండా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మందు, ఉర్లు పెట్టి చంపివేస్తున్నారు. నెమళ్లు, అడవీ పందులు, కుందేళ్లు, ఉడుంలు లాంటి వన్యప్రాణులపై వేటగాళ్లు ప్రతాపం చూపిస్తున్నారు. నియంత్రించాల్సిన అటవీ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కమలాపూర్ మండల కేంద్రంలోని సమ్మక్క గుట్ట, వంగపల్లి బోల్లు, ఉప్పల్ కంచె, గూడూరు బోండాలు, అంబాల గుట్ట ప్రాంతాల్లో విచ్చలవిడిగా వన్యప్రాణాలను చంపుతున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. తాజాగా శుక్రవారం జాతీయ పక్షి నెమళ్ళు చనిపోవడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సమ్మక్క గుట్ట ప్రాంతంలో రైతులకు ఒక నెమలి చనిపోయి కనిపించిందని, మరో నెమలి ప్రాణాపాయ స్థితిలో కొట్టుకుంటుందని అధికారులకు తెలపడంతో ఆసుపత్రికి తరలించారు. అయితే గుట్టు చప్పుడు కాకుండా వన్యప్రాణులను చంపి దుండగులు ఎక్కువ ధరలకు విక్రయించుకుని జల్సాలు చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే పరిసర ప్రాంతాల్లోనూ వన్యప్రాణులు అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు ఇటువైపు కనీసం తొంగి కూడా చూడటం లేదని మండలంలో విచ్చలవిడిగా అక్రమ కలప వ్యాపారం, అక్రమ వన్యప్రాణుల వేటలు సాగుతున్నాయని చర్యలు చేపట్టకపోతే పరిస్థితి మరింత భ్రష్టు పట్టే పరిస్థితి ఉందని సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు

## ప్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించాలి

-యూరియా కొరతతో రైతాంగం ఇక్కట్లు

-ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాసరెడ్డి



**మరిపెడ,మార్చి, 1(ప్రజాజ్యోతి):** మార్కెట్లో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో మాదిరి యూరియాలు ప్రైవేట్ డీలర్లకు కేటాయించాలని ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరిపెడ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాసరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు. యాసంగి సమయంలో రైతులకు అవసరమయ్యే మేరకు యూరియాను ప్రభుత్వ అందుబాటులో ఉంచిందని అయితే సొసైటీల ద్వారానే యూరియా సరఫరా జరుగుతూ ఉండడంతో సమయానికి రైతులకు యూరియా అందడం లేదని అన్నారు. దీనివల్ల రైతులు పంట నష్టపోయే ప్రమాదం వస్తుందని,మరో 15 రోజులపాటు యూరియాకు డిమాండ్ ఉండాలన్న సమయంలో సబ్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ తో పాటుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు మేలు జరిగేలా చూడాలని పేర్కొన్నారు.

## రాష్ట్ర పెరిక కుల సంఘం లీగల్ అడ్వైజర్ గా అల్లం నాగరాజు



**వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):** వరంగల్ కు చెందిన ప్రముఖ న్యాయవాది అల్లం నాగరాజు ను తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం లీగల్ అడ్వైజర్ గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షు డు మద్దా లింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత 20 సం.లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ చాలా క్లిష్టమైన కేసులను కూడా తన ప్రతిభాపాతవాలతో పరిష్కరిస్తూ అల్లం నాగరాజు మంచి పేరును సంపాదించారు. పెరిక కులస్తుల న్యాయ సంబంధమైన సమస్యలకు కూడా సలహాలు సూచనలు ఇస్తూ వారికి అండదండగా నిలుస్తున్నారని, ఇక ముందు కూడా రాష్ట్ర పెరిక కుల సంఘం న్యాయ సంబంధ విషయాలకు లీగల్ అడ్వైజర్ గా అల్లం నాగరాజు సేవలందించాలని తెలిపారు. ఈ సందర్భంగా అల్లం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర పెరిక సంఘం లీగల్ అడ్వైజర్ గా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మద్దా లింగయ్య మరియు కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## దళిత విద్యార్థుల బలవన్మరణాలకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

-ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూర్ రాజ్



**ఎల్కతుర్తి మార్చి01 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రతిష్ఠాత్మక జాతీయ విద్యా సంస్థలలో కులపరమైన వివక్ష భరించలేక దళిత విద్యార్థులు బలవన్మరణాలు చెందడం అత్యంత బాధాకరమని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు అన్నారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న దళితులపై కుల వివక్ష కులపీడన అణచివేత తగ్గడం లేదన్నారు గడిచిన సంవత్సర కాలంలో ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ఐఐటీలు ఐఐ ఎం లాంటి విద్యాసంస్థల్లో 18 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు సుప్రీ ంకోర్టు ధర్మాసనం దృష్టికి రావడం అత్యంత శోచనీయమన్నారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల మూలంగా జాతీయ విద్యాసంస్థలలో దళిత విద్యార్థులు కులపరమైన వివక్షను కులపీడన అణచివేతను భరించలేక బలవన్మరణాలకు పాల్పడి వారి తల్లిదండ్రులకు శోకాన్ని మిగిల్చుతున్నారు. సుప్రీంకోర్టు దళిత విద్యార్థుల ఆత్మహత్యలపై పూర్తిస్థాయిలో న్యాయవిచారణ చేసి ఇటువంటి ఘటనల నివారణకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని దళిత విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని వారి బంగారు భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని మన దేశ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని బొంకూరి రాజు కోరారు.

# తెలంగాణ ఉద్యమకారునికి డాక్టరేట్



**భీమదేవరపల్లి మార్చి, 1(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుడు ప్రభుత్వ ఉపాధ్యా యునికి డాక్టరేట్ ఇచ్చి ఘనంగా సన్మానించారు. మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు మల్లారెడ్డికి ఢిల్లీ కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకు న్నారు. సామాజిక సేవ విభాగంలో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. శనివారం ఢిల్లీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మల్లారెడ్డి గౌరవ డాక్టరేట్ స్వీకరిం చారు. మల్లారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. వీర తెలంగాణ ప్రజా వేదిక కన్వీనర్, తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. 1997 లో వీర తెలంగాణ ప్రజా వేదిక ద్వారా హుస్నాబాద్ లో శంఖారావం పూరించారు. 2001 నుండి తెలంగాణ వచ్చేవరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అంతేకాకుండా జగిత్యాల జిల్లా నమిలికొండ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ, మౌలిక వసతుల కోసం సొంతంగా ఆరు లక్షల రూపాయలు కేటాయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని 1 నుండి 5 తరగతులకు 2012 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మల్లారెడ్డి ప్రారంభించినారు. మల్లారెడ్డి డాక్టరేట్ పట్టా సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉమ్మడి వరంగల్ ప్రజల కల నెరవేర్చిన ప్రధానమంత్రి మోడీ సర్కార్

**వరంగల్ మామునూర్ ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

**ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్**



**ఎల్కతుర్తి మార్చి, 1(ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జాతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ. దేశ ప్రధాని మన తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ నగరానికి విమానాశ్రయం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి వరంగల్ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరిన రోజు అని వరంగల్ ప్రాంత ప్రజలే కాకుండా వరంగల్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల ప్రజలు దేశ ప్రధానికి రుణపడి ఉంటారని, ఈ యొక్క విమానాశ్రయం ప్రకటన కోసం కృషి చేసిన జాతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కృష్ణ రెడ్డి కి మరియు బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని మరొక్కసారి రుజువైందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముక్కే వెంకటేష్ యాదవ్, చేదురాల వెంకటేష్, పెరుగు మధు, వంగ రమేష్, కోడెం రమేష్, విద్యాసాగర్, సుకినే సుధాకర్, సింగన బోయిన రాజు, అంబీర్ శ్రీనివాస్, కొమ్మిడి లచ్చిరెడ్డి, పాంగ్రాల రాజయ్య, ఎట్లా రగోతం రెడ్డి, అల్లి కుమార్, ఎర్ర గొల్ల రాజు, బొక్కల పాటి కుమారస్వామి, చీర్లవంచ అనిల్, శుభవర్ధన్, ఉడుత సూర్యనారాయణ, సల్పాల కిరణ్, దాసరి తేజ, మన్నుర్తి తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్లు కొమ్మిడి నిరంజన్ రెడ్డి, అంబాల ప్రతాప్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ అమరులకు ఘన నివాళులు

-వారి ప్రాణ త్యాగాలే ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి నాంది

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి బ్యూరో మార్చి, 1 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన మాదిగ అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఎందరో మాదిగ అమరుల ప్రాణ త్యాగంతోనే వర్గీకరణ సాధించుకున్నామని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి నివాళులు అర్పించడం జరిగిందని ఆయన అన్నారు. గత 30 సంవత్సరాలు ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన మాదిగలు ఈరోజు 98 శాతం వర్గీకరణ సాధించుకున్నామని ఇంకా రావాల్సిన రెండు శాతం వారి యొక్క స్ఫూర్తితోనే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో వర్గీకరణలు సాధించు కుంటామని తెలిపారు. సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య జ్యోతి ప్రజ్వలన చేస్తూ అమరులకు నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు తూటి చెర్ల దుర్గయ్య అమరులకు మాల వేస్తూ నివాళులు అర్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ఎల్లవేళలా మాదిగలు రుణపడి ఉంటారని వారి త్యాగం వల్లనే ఈరోజు వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, లింగాల సమ్మయ్య, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, సీనియర్ నాయకులు మోతే సాంబయ్య, చేకుర్తి శంకరయ్య, కొలుగూరి రాజయ్య, చకినారపు తారాచంద్, లింగాల సాగర్, లింగాల సుశాంత్, లింగాల కోటి, బెల్లంపల్లి జాషువా, కొలుగూరి శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**భీమదేవరపల్లి మార్చి, 1 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ ప్రజల కల నెరవేర్చిన ప్రధాన మంత్రి మోడీ సర్కార్ వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మండలంలో బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశ ప్రధాని మన తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ నగరానికి విమానాశ్రయం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి వరంగల్ ప్రాంత ప్రజల దశబ్దల కల నెరవేరిన రోజు అని, వరంగల్ ప్రాంత ప్రజలే కాకుండా వరంగల్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల ప్రజలు దేశ ప్రధానికి రుణపడి ఉంటారని, ఈ యొక్క విమానాశ్రయం ప్రకటన కోసం కృషి చేసిన భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి , బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని మరొకసారి రుజువైందని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య ,మాజీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్,దొంగల వేణు, కొంకల సదానందం,దొంగల రనప్రతాప్,వేముల ప్రసాద్,చొప్పరి నవీన్,బొల్లంపల్లి శ్యామ్,అలుగు భాస్కర్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# కరీమాబాద్ లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**-బిజెపి మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహణ**

**వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):** వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం లైన్ క్లియర్ చేసిన సందర్భంగా శనివారం నగరంలోని కరీమాబాదులో బిజెపి మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బోరిగం నాగరాజు మాట్లాడుతూ వరంగల్ వాసుల చిరకాల స్వప్నం అయిన మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి రూ. 450 కోట్లు మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుతోట రాజు, సీనియర్ బిజెపి నాయకులు మాచర్ల దీన్ దయాల్, గోగికార్ అనిల్, శేర్ల అనిల్, 39 డివిజన్ ఉపాధ్యక్షులు రాధారపు



మహేష్, ఐలన్న, 39 డివిజన్ బూతు అధ్యక్షులు, 40 డివిజన్ బూత్ అధ్యక్షులు, 32 డివిజన్ అధ్యక్షులు వంచన గిరి రాజు, 41 డివిజన్ అధ్యక్షులు కర్నె వాసు దేవ్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కంజర్ల విజయ్ మరియు స్థానిక ముఖ్య నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్



**వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):** నగరంలోని కరీమాబాద్ లోని బ్రిలియంట్ హై స్కూల్ లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వారి ప్రతిభతో బయోలాజికల్, ఫిజికల్ సైన్స్, రోబోటిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, హాంటెడ్ హౌస్ మొదలైన దాదాపు 40 సైన్స్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రమ, స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి, చంద్రగిరి కౌశిక్, వన్ లెర్న్ గ్రూప్‌కు చెందిన ఎస్ఆర్ అకడమిక్ కన్సల్టెంట్ లు ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ హై స్కూల్ డైరెక్టర్ బండి అవినాష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యలో సైన్స్ చాలా ముఖ్యమైనది. విద్యార్థులకు టెక్నిక్‌ల సారాంశంతో విజ్ఞానం పెంచడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బండి వీరన్న, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ సతీష్ , ఇంచార్జి మమత, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవసేవ చిన్నారి రచనకు అండగా నిలిచిన జర్నలిస్టులు.



**రాయపర్తి మార్చి, 1(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా - రాయపర్తిభవిష్యత్తు భరోసాకు అండగా నిలవాల్సిన నాన్న-ఆలనా పాలన చూడాల్సిన అమ్మ అనతి కాలంలోనే అనారోగ్యంతో కన్నుమూయడంతో అభం శుభం తెలియని ఆరేళ్ల పసిప్రాయంలో ఉన్న ఆ బాలిక అనాధగా మారింది.... సామాజిక సేవయే పరమావధిగా పనిచేసే జర్నలిస్టులు కూడా తమ వంతు సాయంగా అనాధ బాలికకు ఆర్థిక చేయూతనందించారు... రాయపర్తి మండల కేంద్రం పరిధిలోని కొత్త రాయపర్తికి చెందిన దుబ్బరి రాజు - రేణుక దంపతులకు కుమార్తె ఆరేళ్ల కుమార్తె రచన కలదు. రాజు అనారోగ్య సమస్యతో గత మూడేళ్ల క్రితం మృతి చెందగా ఇంత కాలం పాటు అన్నీ తానే పోషించిన మాతృమూర్తి రేణుక అనారోగ్యంతో అకాల మరణం చెందింది. దాంతో చిన్నారి రచన అనాధగా మారింది. పసిప్రాయంలోనే ఒంటరిగా మారిన చిన్నారి రచన స్థితిగతుల పట్ల స్పందించిన రాయపర్తి విలేకరులు చిన్నారి రచన దీనగాదపై పలు కథనాలు రాయడంతో అనేక మంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయంగా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో సామాజిక వైద్యులుగా పనిచేసే విలేకరులు తమ వంతు సహాయంగా ఐజేయు( ఇండియన్ జర్నలిస్ట్ ఫోరం )జిల్లా అధ్యక్షులు శ్రీరాం రామచంద్రయ్య సారథ్యం లో రచనకు రూ. 7000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చిన్నారి రచన ఆరోగ్య విషయంలో తగిన సహాయ సహకారా లను అందిస్తామని శ్రీరామ్ చంద్రయ్య తెలిపారు. చిన్నారి రచనకు అండగా ఉండాలని బంధువులు, ఆత్మీయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, ఐజేయు జిల్లా ఈసీ మెంబర్లు మాచర్ల పరమేశ్వర్, గిరుక సురేష్, కొండపెల్లి ప్రసాద్ రావు, బిర్రు నాగరాజు, గారె సందీప్, పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**-ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ**



**భీమదేవరపల్లి మార్చి, 1(ప్రజాజ్యోతి):** మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కడారి ప్రభాస్ మాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకట స్వామి మాదిగ అమరవీరులకునివాళి అర్పించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ ఘనత మాదిగ అమరవీరులకే అంకితం చేస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి ఒకటిన మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్కరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కడారి ప్రభాస్, ముల్కనూర్ తాజా మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, కెఎంఆర్ ఇండస్ట్రీ ఎండి కొడముంజ మహేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఐలపాక స్వామి ,ఎమ్మార్పీఎస్ మహిళ మండల అధ్యక్షురాలు వేల్పుల పాప అక్క,అంబేద్కర్ సంఘం నాయకులు వెల్తూరి ప్రేమ్ కుమార్ , కండే సుధాకర్, అంబాల చక్రపాణి,బహుజన నాయకుడు తూముల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మామునూరుకు విమానాశ్రయంమంజూరైనందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝూన్సీ రెడ్డి.



**రాయపర్తి,మార్చి, 1(ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా, ఈ ప్రాజెక్టు కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి శనివారం కృతజ్ఞతలు తెలిపారు .మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి ఇచ్చింది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ. పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదన్న నిబంధనను ఉపసంహరించి, ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేసింది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తీసుకోబడింది. ఈ విమానాశ్రయం నిర్మాణం పూర్తయితే, వరంగల్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగడంతో పాటు పరిశ్రమల స్థాపనకు కూడా ఇది సహకరించనుంది ఈ సందర్భంగా మరోమారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి పరమార్శ



**టేకుమట్ల మార్చి, 1(ప్రజాజ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ టేకుమట్ల మండల అద్యక్షులు సంగి రవివర్మ తాత మండలంలోని గర్మిళ్లపల్లి వాస్తవ్యుడు మోరె చంద్రయ్య ఇటివల అనారోగ్యం తో మరణించారు.వారి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఇసి మెంబర్ సంగి రవి,బహుజన సమాజ్ పార్టీ జిల్లా అద్యక్షులు పోన్న బిక్షపతిగౌడ్, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేశ్,సారయ్య పాలుగోన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరులకు నివాళులు



**వాజేడు,మార్చి, 1(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామిమాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిగ అమరవీరుల చిత్రపటాలకు శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు వావిలాల స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ అమరులైన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వంపై మరో పోరాటానికి అమరుల సాక్షిగా సిద్ధపడాల్సిందిగా మాదిగలను కోరారు. మాదిగల ఆశయ సాధనలో కలిసికట్టుగా ఉండి వర్గీకరణను సాధించి తీరుతామని ప్రతిజ్ఞ చేసి, జోహార్ మాదిగ అమరవీరులారా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగల సీనియర్ నాయకులు చెన్నం ఎల్లయ్య, బల్సుపాటి రాజు, అరిక్కిళ్ల వేణుమాదిగ, కర్నె ఓంకార్, చెన్నం ఆదినారాయణమాదిగ,పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి



**మరిపెడ, మార్చి, 1(ప్రజాజ్యోతి):**
భవన నిర్మాణ కార్మికుడు గుడిసె శ్రీను(45)ఆయన తల్లి ఇద్దరు ఒకేరోజు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం వీధిన పడడంతో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఎల్లంపేట గ్రామంలో గుడిసె శీను కుటుంబాన్నిఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా గుండెపోటుతో గుడిసె శీను మృతి చెందడం భవన నిర్మాణ కార్మిక రంగానికి ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని ఉప్పలయ్య అన్నారు.వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోగుడిసె శ్రీనుభార్య ధనమ్మ, కొడుకు శ్రీకాంత్, కూతురు శృతి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆలేటి ఉప్పలయ్య, బూర్గుల ఉపేందర్,కోటపాటి గోపి, బూర్గుల వెంకన్న,తోపాటు మండల నాయకులు భూష్పాక ముత్తయ్య, సురబోయిన బిక్షం,కొమురే వీరయ్య, పఠాన్ రంజాన్,పరశురాములు,రాజు, తదితరులు ఉన్నారు.

## మారోని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి ,మార్చి, 1(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామం శ్రీరామ్ నగర్ తండా లోతేజవత్ మరోని ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్. ఆర్. ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఫౌండేషన్ ప్రతినిధులు, బి. ఆర్. ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ గబ్బేట లక్ష్మి యాకయ్య, ఆశ్రఫ్ పాషా , గూబ ఎల్లయ్య పార్టీ ముఖ్య నాయకులు బాలు నాయక్, ఎనగందుల సామ్రాట్, సంతోష్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ టి.పి.సి.సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.



**రాయపర్తి, మార్చి, 1(ప్రజాజ్యోతి):**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ ఆదేశాల మేరకు శనివారంరాయపర్తి మండల కేంద్రానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి శ్రీలత-శ్రీనివాస్ దంపతుల కుమార్తె సుప్రియ-సందీప్ ల నిశ్చితార్థ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆశీర్వదించిన మాజీ టి. పి. సి. సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలోమాజీ మండల రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు,మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మహమూద్ మండల ముఖ్య నాయకులు. మల్యాల నరసింహామూర్తి,మాజీ ఎంపిటిసి గూగుల్ స్వప్న-విజయ్ నాయక్,మేరుపోజు రవి,పూజారి సంతోష్,పిల్లి రవీందర్ పెల్లి కొమురయ్య,మైస మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణే..! మాదిగ అమరవీరులకు నిజమైన నివాళి..! ఎమ్మార్పీఎస్

- అమరవీరుల త్యాగం దళిత జాతి మరిచిపోదు..!
- మందకృష్ణ మాదిగ నేతృత్వంలోనే ఎస్సీ వర్గీకరణ
- ఘనంగా అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఘన నివాళి



**కమలాపూర్ మార్చి, 1 (ప్రజాజ్యోతి):**
ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం సాగిస్తుంటే ఆయన మాటే వేదంగా, ఎస్సీ వర్గీకరణే ప్రాణంగా ఉద్యమిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన మాదిగ అమరవీరులకు దళిత జాతి ఎప్పుడు రుణపడి ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. రాజు మాట్లాడుతూ.. ఆగస్టు 1న సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పుని ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాదిగ అమరవీరులకు ఈ తీర్పు అంకితం చేసామన్నారు. ఎంతమంది ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని కుతంత్రాలు చేసిన ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దళితులు ఏకమవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగ అమరవీరుల త్యాగఫలం ఒమ్ము కాదని వారి త్యాగానికి దళిత జాతి రుణపడి ఉంటుందని అన్నారు. అనంతరం అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల శ్రీనివాస్ ,చిలువేరు సంపత్,శనిగరపు రవీందర్, నద్దునూరి ప్రసాద్, ఇసంపల్లి రమేష్, చంద్రమౌళి, ప్రభాకర్, రాజమల్లు, శ్రీనివాస్, భూమయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్ నాయక్ తండాలో నీటి ఎద్దడి నివారణకు బోరింగ్ వహించిన ఎస్.ఆర్.ఆర్

**ఏడ పోయినాడు రాయపర్తి, మార్చి 1, ప్రజా జ్యోతి.**
రాష్ట్రమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం బాలు నాయక్ తండా గ్రామంలో ఇటీవల తండా పర్యటన కు వచ్చిన తనకు మంచి నీళ్లకు ఇబ్బంది అవుతుంది అని స్థానిక మహిళలు, ప్రజల వినతి మేరకు తక్షణమే స్పందించి తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25,000 రూపాయలు ఖర్చు పెట్టి బోరింగ్ వేయించి స్థానిక ప్రజలకు మంచి నీళ్ల సౌకర్యం



కల్పించిన ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక మహిళలు మాట్లాడుతు అడిగిన వెంటనే మాకు బోరింగ్ సౌకర్యం కల్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. బోరింగ్ ను ప్రారంభించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, స్థానిక మాజీ సర్పంచ్ బానోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట మార్చి, 1(ప్రజాజ్యోతి):**
మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన భూతాల వీరన్న ఇటీవల అనారోగ్య కారణా లతో మృతి చెందారు. ఆరే సంక్షే మ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయ లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ గ్రామంలో సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకుని వివిధ కారణాలతో సంఘంలోని సభ్యులు మరణించినట్లయితే వారి కుటుంబానికి సంఘం నుం చి 5000 రూపాయల ఆర్థిక సహా యం అందజేయాలని నిర్ణ యిం చుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా భూతాల వీరన్న కుటుం బానికి సంఘం తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెకారి రాజేందర్ గుజ్జుల రవీందర్ జీ, మారుజోడి నిరంజన్, తుమ్మం పల్లి గోపాల్ రావు, భాస్కర్, భూతాల రాజు, లడే శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్ డీ పట్టా పొందిన 'శంకర జ్యోతి'



**దామెర, మార్చి 01 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిలివాయి గ్రామానికి చెందిన జి. సరోజన – ఆదిరెడ్డి దంపతులకు 3వ పుత్రుడు అయిన గట్ల అనిల్ రెడ్డి సతీమణి 'శంకరజ్యోతి' కి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పిహెచ్ డీ పట్టా లభించింది. ఖమ్మం జిల్లాలోని ట్రైబల్ గురుకులం డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న శంకరజ్యోతికి గణితంలో "ఏ స్టడీ ఆన్ రెగ్యులర్ డామినేషన్ ఇన్ లిటాక్ట్ గ్రాఫిక్స్" అనే అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి పట్టా లభించింది. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో తన విద్యను అభ్యసించినారు. గణితంలో ఇబ్బందులు పడే వారికి సులభంగా అర్థమయ్యే విధముగా ఉండేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పిహెచ్ డీ పూర్తి చేసినట్లు శంకరజ్యోతి తెలిపారు. తనకి సహాయ సహకారాలు అందించిన ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగంలోని ప్రొఫెసర్స్, అలాగే అమ్మ, నాన్న పద్మావతి సోమిరెడ్డి మరియు కుటుంబ సభ్యులకు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రీన్ వుడ్ స్కూల్లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ ప్రోగ్రాం

- కళా నృత్యాలతో అలరించిన విద్యార్థులు

**భూపాలపల్లి బ్యూరో మార్చి, 1(ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు కళా నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలు అవలోబించాలని ఉన్నత స్థాయిలో నిలిచి పాఠశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హేమాచల క్షేత్రంలో భక్తుల సందడి



**మంగపేట, మార్చి, 1(ప్రజాజ్యోతి):**
మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి హేమా చల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకు న్నారు. అనంతరం భక్తులు స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయా నికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసా దాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, అలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాళ్లపల్లి అర్జున్ ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి పాలభిషేకం

**వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ శంభునిపేట జంక్షన్ లో బిజెపి ఖిలా వరంగల్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ ఆధ్వర్యంలో శనివారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి రూ. 450 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ప్రధాని మోదీకి ధన్యవాదములు తెలుపుతూ ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక అయినా ఎయిర్పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని అడ్డంకులను తొలగించి అనుమతులను, నిధులను జారీ చేసిందని తెలిపారు. అనంతరం ప్రజలకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బక్కిరంజిత్, శ్రీరామోజు మోహనా చారి, మిట్టపెల్లి కపిల్, కర్నె రవీందర్,



ఆరె కార్తీక్, కర్నె వాసుదేవ్, చాపల నాగరాజు, దూడ పరమేష్, దుబ్యాల అశోక్, దారబోయిన అనిల్, కృతం రంజిత్, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్, శేర్ల అనిల్ కుమార్, బోయిని రాజు, బౌరిశెట్టి రాజేష్, ఆవునూరి రంజిత్, తోట కృష్ణ, గూడూరు తిరుపతి రెడ్డి, పందిరి చందు, ఆకుతోట అజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**శాయంపేట మార్చి, 1(ప్రజాజ్యోతి):** మాదిగ అమరవీరులకు మరణం లేదని వారు సజీవంగా మాదిగల మనసులో జీవించే ఉంటారని ఎమ్మార్పీఎస్ మాదిగ మండల అధ్యక్షులు తుడు వెంకటేష్ ఒక ప్రకటనలలో తెలిపారు. శాయంపేట మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరులకు



నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా మండల కమిటీ స్టీరింగ్ చైర్మన్ ముక్కెర మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాకత్వంలో అమరులైన జాతి త్యాగదనులను ఎన్నటికీ మరువలేమని అన్నారు. అమరవీరుల నెత్తుటి సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించినట్లు తెలిపారు. అనునిత్యం మీ పోరాట ప్రతిమను స్మరించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మామిడి భాస్కర్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సదయ్య, గడ్డం బాబు, బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, కిరణ్ మాదిగ, పోతుగంటి సాంబరాజు, మోహన్, సాంబయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ : చల్లా సుధీర్ రెడ్డి



**ఘనపూర్ స్టేషను / మార్చి, 1(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన గుర్రపు లక్ష్మి శుక్రవారం అనారోగ్యంతో మరణించగా శనివారం ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మృతుడి కుల పెద్దలు మాజీ సర్పంచ్ గుర్రపు దశరథం, గుర్రపు బుచ్చయ్య , గుర్రపు చోక్కయ్య , గుర్రపు పెద్దపురం, ఎడమ రమేష్ అక్కెనపల్లి వెంకటయ్య, ఎండి మోసిన్ అలీ ,పాలకుర్తి నాగరాజు, పులి రవి, దామెర శ్రీను, బొల్లం నాగరాజు, మేకల అనిల్, కాసర్ల తిరుమలేష్, బూస రాకేష్ మృతుడి కుల పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకాన్ని అమలు చేయండి

**- టి ఆర్ ఆర్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు**

**పరకాల,మార్చి, 1(ప్రజాజ్యోతి):** రాష్ట్ర సర్కారు పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఆర్డీఓ కు వినతిపత్రం సమర్పించారు. పంట బీమా ఆవశ్యకతను అందులో ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాలలో వరి పంట సాగులో ఉన్నదని, యాసంగి వరి పంటకు దోమ పోటు, అగ్గి తెగులు, వడగండ్ల వానలతో కోలుకోలేని విధంగా గతంలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అమలు చేసే అవకాశం లేనందున.. భవిష్యత్తు లో పంట నష్టం పెద్ద ఎత్తున జరిగే



అవకాశం ఉన్న వరి, మిరప మొక్కజొన్న మామిడి పంటల రైతులకు అండగా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని పంటల భీమా పథకం అమలు పరిచాలని కోరారు. రైతులు నాయకులు సు రావు బాపూరావు, లోనే సతీష్, కోడెం రవీందర్ రైతులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగంగా జరగాలి

**- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**- క్షేత్ర స్థాయి లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల తీరు పరిశీలన**



**వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):** వేగవంతంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలో కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన తీరును కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పరిధి 40వ డివిజన్ ఉర్సు ప్రగతి నగర్ కాలనీ, 43వ డివిజన్ తో పాటు దూపకుంట, నక్కలపల్లిలో కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన, ఆప్ ద్వారా కొనసాగుతున్న నమోదు తీరును కమిషనర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు అర్హత పొందిన 150 మంది దరఖాస్తు దారులకు ప్రతి రోజు ఫోన్ ద్వారా సమాచారం అందజేసి ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో పాల్గొనాలని తెలియజేయడంతో పాటు జూనియర్ అసిస్టెంట్లు రోజు 30 మంది దరఖాస్తులను పరిశీలించి ఆప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపి యెర్షాద్, టిపిఎస్ లు అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి



**గణపురం మార్చి, 1(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రానికి చెందిన పుప్పాల రవి (47) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గణపురం కు చెందిన రవి వృత్తిరీత్యా పరకాల ఆర్టీసీ డిపోలో ఉద్యోగం చేస్తున్నారు. తన స్వగ్రామమైన గణపురానికి శుక్రవారం సాయంత్రం వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రవి తండ్రి రామారావు తిరుపతి వెళ్లడంతో ఒంటరిగా ఇంట్లో ఉన్న తల్లికి తోడుగా ఉండేందుకు రవి రావడం జరిగిందని ప్రమాదవశాత్తు భావి వద్ద చేయి కడుక్కునేందుకు వెళ్లి జారి పడడంతో మృతి చెందాడు. మృతుడు రవికి భార్య ఇద్దరు పిల్లలున్నారు.

## అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు నడిపించాలి : డిఆర్డిఓ వసంత



**కొడకండ్ల / జనగామ, మార్చి, 1(ప్రజాజ్యోతి):** అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు నడిపించాలని డిఆర్డిఓ వసంత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం అధికారులను ఆదేశించారు. గ్రామానికి 65 మంది కూలీలు టార్గెట్ అన్ని గ్రామాలలో మార్చి లోపు కేటాయించిన బడ్జెట్ మొత్తం కూలి మెటీరియల్ పూర్తి పేమెంట్ చేయాలని, టాంకర్స్ పేమెంట్, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, పశువుల పాకలు, నర్సరీలా పేమెంట్, పెండింగ్ పనులను పూర్తి చేసి పేమెంట్లు చేయాలి నీ జిల్లా డిఆర్డిఓ వసంత ఆదేశించారు. ఏపీఓ నరిగే కుమార స్వామి, టి ఏ యాకయ్య, సుధీర్, కంప్యూటర్ ఆపరేటర్స్ రాజు, నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు సురేష్, సాలయ్య, సమ్మయ్య, మహేందర్, వెంకన్న, పాల్గొన్నారు.

## సంరక్షలో డా.కేరాంకుమార్ రెడ్డికి ఘన సన్మానం



**వరంగల్ సిటీ, మార్చి01 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్ అధ్యక్షులు, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాటం రామ్ కుమార్ రెడ్డి నీ సంరక్ష హాస్పిటల్ యాజమాన్యం, చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా సన్మానించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్ కుమార్, వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి, డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్, డాక్టర్ అజిత్ మమ్మద్, డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ హెచ్. సంధ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ పోల నటరాజ్ తదితరులు సంయుక్తంగా డాక్టర్ కాటం రామ్ కుమార్ రెడ్డిని పూలమాలలతో, శాలువా, మొమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రయత్నిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్, ఈసి మెంబర్లు డాక్టర్ కోడం రామ్మోహన్, డాక్టర్ దొడ్డ ప్రసాద్ రెడ్డి లను కూడా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ కస్తూరి ప్రమీల , డాక్టర్ హరీష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చైత్ర , డాక్టర్ శ్రీధర్ రెడ్డి , డాక్టర్ కలీం, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలి

-ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు..



**పరకాల,మార్చి, 1(ప్రజాజ్యోతి):**
కమీషనర్ పంచాయతీ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి హనుమకొండ టెలికాన్ఫరెన్స్ తీసుకుని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను పూర్తి చేయడానికి ప్రతి రోజూ 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేసినందున మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరకాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఇ.జి.ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సోమవారం నుంచి కూలీల సంఖ్యను పెంచాలని నర్సరీలలో రోజు రెండుసార్లు వాటరింగ్ చేయాలని, ప్రైమరీ బెడ్లలో విత్తనాలు వేసి ఉంచాలని చెప్పారు. ఈనెల 15 వరకు గ్రామాలలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ప్రతి రోజూ సానిటేషన్ పనులను పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.పీ.ఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక యంత్రాలపై సిబ్బంది ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలి

-అదనపు కలెక్టర్: పింకేష్ కుమార్



**జనగామ / మార్చి 01, (ప్రజాజ్యోతి) :** అగ్నిమాపక యంత్రాలపై సిబ్బంది ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అగ్నిమాపక యంత్రాల వినియోగంపై కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి శిక్షకులతో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని, వాటి పనితీరును తెలుసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఏ.కె. మన్సూరి, సిబ్బంది పాల్గొన్నారు.

## కాసర్ల శ్యాం కు ఘన సన్మానం




**వరంగల్ సిటీ, మార్చి 01(ప్రజాజ్యోతి):**
ప్రముఖ సినీ గేయ రచయిత, కుర్రకారులను ఉర్రూతలూగించే పాటల రచయిత కాసర్ల శ్యామ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మార్చి 06న న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (ఎన్.వై.టి.టి.ఏ) సభలకు కాసర్ల శ్యామ్ వెళ్తున్నారు. శనివారం వరంగల్ కు విచ్చేసిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంట్నేషనల్ వారు కాసర్ల శ్యామ్ ను ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ గందె నవీన్, వి గిరిధర్, ఆడేపు రవీందర్, రత్నాకర్, జనగం రాము, ల. వేణుగోపాల్, గోపి పాల్గొన్నారు.

# చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి, 1(ప్రజాజ్యోతి):**
న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షా లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ. ఎస్పీ ,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా






పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాల్ని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూతగాదాల్లో తల దూర్చవద్దని, రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని, త్వరలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయి. కావున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు, షేక్ సలీమా,రవీందర్, రాజమహేంద్ర నాయక్,ఏ. ఎస్పీ చేతన్, మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## తెలంగాణలో రెండవ విమానాశ్రయాన్ని ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం

**పాలకుర్తి మార్చి, 1(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో రెండవ విమానాశ్రయం వరంగల్ జిల్లాలోని మామునూరు లో ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసేందుకు నిధులు విడుదల చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాల భిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన అప్పటినుండి నేటి వరకు కూడా అమృత నగరం పేరుతో వరంగల్ కి అనేకమైన వేలకోట్ల నిధులను మంజూరు చేశారని మామునూరులో విమానాశ్రయం ఏర్పాటు కు 400 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారని ప్రధాని నరేంద్ర మోడీ కి వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలు రుణపడి



ఉంటారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి నరేంద్ర మోడీ నిధులు ఇవ్వడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుతో ప్రజలు వ్యాపార పరంగా వివిధ దేశాలతో పాటు దేశంలోనే వివిధ నగరాలకు రవాణా సులభతరం అవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాన్సిల్ మెంబర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు, మండల నాయకులు కాసోజు సమ్మయ్య చారి,మామిండ్ల వెంకన్న, బీజేవైఎం నాయకులు రాన ప్రతాప్ చారీ,తండ వినయ్,కర్ణాకర్,బెల్లి సతీష్,కుమార్,శ్రీనివాస్,చారీ తదితరులు పాల్గొన్నారు.

# వాయిదా పడ్డ పద్మశాలి గ్రామ, మండల కమిటీ ఎన్నిక



**శాయంపేట, మార్చి, 1(ప్రజాజ్యోతి):**
పద్మశాలి కుల గ్రామ, మండల కమిటీలను అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు హనుమకొండ పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య తెలిపారు. వాయిదా పడిన గ్రామ, మండల కమిటీలను ఈ నెల 9వ తారీఖున వేయనున్నట్లు తెలియజేశారు. గ్రామ, మండల కమిటీ ఎన్నికలకు పద్మశాలి యువకులు, నాయకులు 9వ తారీఖున జరిగే ఎన్నికకు గ్రామ, మండల పద్మశాలీలు తొమ్మిదవ తారీకు ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ కమిటీ మెంబర్ భాసని చంద్రప్రకాష్, జిల్లా పద్మశాలి సంఘ జనరల్ సెక్రెటరీ పాశి కంటి రాజేంద్రప్రసాద్, యువజన నాయకుడు బిల్లా యాదగిరి, నాయకులు కందగట్ల రవి,దిడ్డి రమేష్, సామల మధుసూదన్, వావిలాల వేణుమాధవ్, బాసని లక్ష్మీనారాయణ, సామల రవీందర్, వంగరి సాంబయ్య, బాసని రవి, మార్కండేయ, చిందం రవి, గుర్రం అశోక్, పద్మశాలి కుల యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్ వార్షికోత్సవ, వీడ్కోలు వేడుకలు

**డోర్నకల్ మార్చి, 1(ప్రజాజ్యోతి):** డోర్నకల్ మండల కేంద్రమైన సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్ పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ హెలెన్ రాణి ఆధ్వర్యంలో ఘనంగా పాఠశాల వీడ్కోలు వేడుకలు, తొమ్మిదో తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థు లకు ఘనంగా వీడ్కోలు పార్టీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ మాట్లాడారు విద్యార్థులు తమ భవిష్య త్తును చదువుతో చక్కగా తీర్చిదిద్దు కోవాలని చదువు చెప్పిన లెక్చరర్లకు, తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలని చెడు అలవాట్లకు బానిసలు కాకూడ దని వచ్చే త్రైమాసిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించా లని కోరారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కరస్పాండెంట్ పసల ఆంటోనీ మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి విద్యార్థి దశకి చాలా ముఖ్యమైనదని ఈ దశలో మంచిని గ్రహించి చెడును త్యజించి టీవీ , సెల్ ఫోన్ లకు బానిసలు కాకూడ దని ,బాగా చదివి తల్లిదండ్రు లకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అతిధు లకు సన్మాన కార్యక్రమం నిర్వహించి, ఆటలు పోటీల్లో గెలిచిన టువంటి విద్యార్థులకు అతిథులు అధ్యాపకుల చేతుల మీదుగా బహుమతులను అందజే శారు. సాంస్కృతి కార్యక్రమా ల్లో విద్యార్థుల నాట్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమం లోఅధ్యాపకులు, విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**-కాలువ పూడిక తీత పనులు ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.**



**రాయపర్తి, మార్చి, 1(ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం,మైలారం గ్రామంలో వున్న ఎస్సారెస్పీ కాలువ పూడికతో కూరుక పోయి,స్థానిక రైతులు ఇబ్బంది పడుతూ ఉండడంతో,నీటి సమస్యను పరిష్కరించడానికి శనివారం పూడిక తీయు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించిన

రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎంమ్మెల్యే యశశ్విని రేడ్డి తోనే సాధ్యం అని,రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పిఠ వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మండల నాయకులు:- భూపాల్ రెడ్డి రత్నాకర్ రెడ్డి దూరిశెట్టి రాజు,బుచ్చిరెడ్డి,మైబు రెడ్డి,యాకుబ్ రెడ్డి,గణేష్ మురళి శ్రీశైలం,మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమీక్ష




**నర్సంపేట మార్చి, 1(ప్రజాజ్యోతి):** నర్సంపేట పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జోనా అధ్యక్షతన పురపాలక సంఘ కార్యాలయం కు సంబంధించినటువంటి 2024-25 సంవత్సరానికి గాను సంబంధించిన టువంటి ఇంటి పన్ను, నల్ల పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను, ఎల్ ఆర్ ఎస్, తదితర మున్సిపల్ కార్యాలయం కు సంబంధించినటువంటి పలు అంశాలపై మున్సిపల్ స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ.జో నా మున్సిపల్ కమిషనర్ నర్సంపేట మాట్లాడుతూ. సకాలంలో ఇంటి పన్ను, నల్ల పన్ను. ట్రేడ్ లైసెన్స్ పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు సూచించారు. ఇంటి పన్నుల్లో మొండి బకాయిలు ఉన్నవారి బకాయిలు త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ 2020 లో 1000 రూపాయల చెల్లించి రిసిప్ట్ పొందినవారు సరైన డాక్యుమెంట్స్ ఈసీ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సెంటర్ ఇచ్చి వారి యొక్క ల్యాండ్ ను రెగ్యులేషన్ చేపించుకోవాలని ప్రజలను సూచించారు. ఇట్టి కార్యక్రమంలో టి. సంపత్ కుమార్ ఐ/సి మేనేజర్, శ్రీమతి ఎ.రజిని జేఏవో, కే రాజేష్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్,రమ్యకృష్ణ టిఓ, డి సంధ్యారాణి,టిపిఎస్,శ్రీ బి నాగరాజు సానిటరీ, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ స్టాఫ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పాలకుర్తి కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**పాలకుర్తి మార్చి03(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాసే ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థినులకు పెన్నులు,ఎగ్జామ్ ప్యాడులను శనివారం మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సహకారంతో 150 మంది విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగారెడ్డి, ఎంఈఓ పోతుగంటి నరసయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నవీన, సిబ్బంది పాల్గొన్నారు.

## కోతలనడుమ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-తండ్రి కొడుకు ఇద్దరు అక్కడికక్కడే మృతి**



**ఎల్కతుర్తి మార్చి03(ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తండ్రీకొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు. సైకిల్ ను క్రేన్ లారీ ఢీకొనడంతో ఘటన చోటుచేసుకుంది. మృతులు తంగెడ రాజేశ్వరరావు (60),వికాస్ (20) పింఛన్ కోసం కోతులనడుమ నుంచి ఎల్కతుర్తి కి వస్తుండగా ప్రమాదం జరిగింది. వికాస్ వికలాంగుడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.